www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -175 శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# రెడ్ అలెర్ట్

## తెలంగాణలో భారీ వర్షాలు..

## కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు



కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్న ముఖ్యమంత్రి

అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించాలని సూచన

విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖకు సూచన

2లో.



రానున్న రెండు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆయన కీలక సూచనలు జారీ చేశారు. కలెక్టర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు.

# రాజ్‌భవన్‌కు చేరిన ఫైల్

## ఫార్ములా ఈ-రేసు కేసులో

## కేటీఆర్‌కు బిగుస్తున్న ఉచ్చు..





కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరిన ప్రభుత్వం

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి రాజ్‌భవన్‌కు చేరిన దస్త్రం

ఫైల్‌పై న్యాయనిపుణుల అభిప్రాయం కోరుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

కేటీఆర్ ఆదేశాలతోనే రూ. 54.88 కోట్ల నష్టం జరిగిందన్న ఏసీబీ నివేదిక

విజిలెన్స్ కమిషనర్ కూడా ప్రాసిక్యూషన్‌కు గ్రీన్ సిగ్నల్

ఐఏఎస్ అరవింద్ కుమార్‌పై చర్యలకు కేంద్ర అనుమతి కోసం లేఖ

# స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

## నేతలను అలర్ట్ చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్


## ముఖ్యనేతలతో కెటిఆర్, హరీష్ రావుల టెలి కాన్ఫరెన్స్



హైదరాబాద్, **సెప్టెంబర్25ప్రజావినికిడి** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పార్టీ నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు- చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. **మిగతాది 2లో...**

# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

## వేడుకలకు హాజరైన మంత్రులు సీతక్క, సురేఖ



హైదరాబాద్, **సెప్టెంబర్25ప్రజావినికిడి** డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను గురువారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. **మిగతాది 2లో...**

# మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు



2లో.

# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

- రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం
- రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం
- రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు



న్యూఢిలీ **సెప్టెంబర్25ప్రజావినికిడి**

దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం**మిగతాది 2లో...**

# స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు.

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో తన పేరు చేర్చడంపై స్మిత అభ్యంతరం

కమిషన్ నివేదికను కొట్టివేయాలంటూ న్యాయస్థానంలో పిటిషన్

ఈ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దన్న కోర్టు



2లో.

# గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత

సిఎస్ రామకృష్ణారావు వెల్లడి



2లో.

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

## వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం

## ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : మహేశ్‌కుమార్‌గౌడ్



న్యూఢిల్లీ **సెప్టెంబర్25ప్రజావినికిడి**

బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.**మిగతాది 2లో...**

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

(మొదటి పేజి తరువాయి)

అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్ గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ- చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు.

ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయస్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తున్నారా? బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమలవుతోంది.. దేశంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. అభివృద్ధి వేగవంతంగా సాగుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే.. మనం వేగంగా పురోగతి సాధిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో.. కొందరు దివాళాకోరు మాటలు మాట్లాడం సరికాదు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు

హైదరాబాద్, **సెప్టెంబర్25ప్రజావినికిడి** మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇక అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలుగా నిర్ధారించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేశారు అధికారులు.

# స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

(మొదటి పేజి తరువాయి)

అందరితో మమేకమై ఉండే గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. ప్రజలు భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. హామీలు అమలు చేయకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో భారత రాష్ట్ర సమితి హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు.. ఇప్పుడు పల్లెల్లో పరిస్థితిని కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు- చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా భారత రాష్ట్ర సమితి నేతల ద్వారా బతుకమ్మ కోసం ఏర్పాట్లు- చేసేలా చూడాలని సూచించారు.అదే సందర్భంలో ప్రజలతో నిత్యం సంబంధాలు నెరుపుతూ ముందుడాలని అన్నారు.



# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

(మొదటి పేజి తరువాయి)

తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు

హైదరాబాద్, **సెప్టెంబర్25ప్రజావినికిడి**

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ కు హైకోర్టు ఊరటనిచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన విషయం విదితమే. ఈ నివేదికలో ఐఏఎస్ స్మితా సబర్వాల్ పేరును కూడా కమిషన్ పేర్కొంది. దీనిపై స్మితా సబర్వాల్ హైకోర్టును ఆశ్రయించారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని ఆమె న్యాయస్థానంలో సవాల్ చేశారు. కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఇప్పటికే దాఖలైన పిటిషన్లతో కలిపి దీనిని విచారిస్తామని పేర్కొంది.

# గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

## సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత

## సిఎస్ రామకృష్ణారావు వెల్లడి

హైదరాబాద్ **సెప్టెంబర్25ప్రజావినికిడి** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్ -1 అభ్యర్థులకు ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వెల్లడించారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నత అధికారులతో సి.ఎస్. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్-1 ద్వారా ఎంపి-కై-న 563 మంది అభ్యర్థులకు అపాయిం-టె-÷-మంట్ ఆర్డర్లు అందిస్తారని సిఎస్ తెలిపారు. దాదాపు 18 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులందరినీ కూడా ఆహ్వానిస్తున్నట్టు- సి.ఎస్ తెలిపారు. ఎంపి-కై-న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఒక్కొక్క అభ్యర్థికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, రెవిన్యూ, హోం, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు- పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి హార్థిక ఉత్తేజకరమైన వాతావరణంలో నియామక పత్రాలు అందచేయాలని, ప్రభుత్వ సర్వీస్ పట్ల వారికి ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు- చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ఈ -టె-లి కాన్ఫరెన్స్ లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సబ్యసాచి ఘోష్, వికాస్ రాజ్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, డీజీపీ జితేందర్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీ-కే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

(మొదటి పేజి తరువాయి)

జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు ఆగిపోయింది. తన, మన భేదం లేకుండా హైడ్రా పని చేస్తోంది. పీసీసీ పాదయాత్ర సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జ్ మీనాక్షి నటారాజన్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయింది. బీఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదు. ఏం చూసి బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి బీజేపీ నాయకులకు ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపొచ్చు ' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్నిటిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయితీ. కాంగ్రెస్‌తో కవితకు ఏలాంటి సంబంధం లేదు. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది ?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్‌రెడ్డిది రెండున్నరేళ్ల నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి కేసీఆర్, కేటీఆర్ వ్యూహ రచన చేసి గత ఎన్నికల్లో గెలిచారు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. క్లియర్ ఆధారాలు ఉన్నాయి' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# రాజ్‌భవన్‌కు చేరిన ఫైల్

## ఫార్ములా ఈ-రేసు కేసులో

## కేటీఆర్‌కు బిగుస్తున్న ఉచ్చు..


హైదరాబాద్, **సెప్టెంబర్25ప్రజావినికిడి**

రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైన ఫార్ములా ఈ-రేసు కేసు వ్యవహారం కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌ను కోరింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి సంబంధిత దస్త్రం రాజ్‌భవన్‌కు చేరినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ ఫైల్‌ను అందుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, దీనిపై న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. వారి సూచనల అనంతరం గవర్నర్ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

అంతకుముందు, ఈ కేసుపై లోతైన దర్యాప్తు చేపట్టిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), కేటీఆర్‌తో పాటు ఇతర నిందితులపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. ఏసీబీ నివేదికను పరిశీలించిన విజిలెన్స్ కమిషనర్ కూడా ఇందుకు పచ్చజెండా ఊపారు. ఈ సిఫార్సుల ఆధారంగానే ప్రభుత్వం ఇప్పుడు గవర్నర్ అనుమతి కోసం ఫైల్‌ను ముందుకు పంపింది.

**ఏసీబీ నివేదికలో కీలక ఆరోపణలు**

ఫార్ములా ఈ-రేసు ఒప్పందం నుంచి నిధుల చెల్లింపుల వరకు అనేక నిబంధనలను ఉల్లంఘించారని ఏసీబీ తన నివేదికలో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా రెండు విడతల్లో విదేశీ కరెన్సీ రూపంలో డబ్బు చెల్లించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ. 54.88 కోట్ల నష్టం వాటిల్లిందని పేర్కొంది. అప్పటి పురపాలక శాఖ మంత్రిగా



ఉన్న కేటీఆర్ ఆదేశాల మేరకే ఈ ప్రక్రియ మొత్తం జరిగిందని చెప్పడానికి తమ వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని ఏసీబీ తెలిపినట్లు సమాచారం.ఈ కేసులో కేటీఆర్‌తో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఫార్ములా ఈ-ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) సంస్థ, ఏస్ నెక్స్ట్‌జెన్ సంస్థ ఎండీలను ఏసీబీ నిందితులుగా చేర్చింది. ఐఏఎస్ అధికారి అయిన అరవింద్ కుమార్‌పై అవినీతి నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. దీంతో, ఆయనపై ప్రాసిక్యూషన్‌కు అనుమతినివ్వాలని కోరుతూ కేంద్ర సిబ్బంది, వ్యవహారాల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో లేఖ రాయనున్నట్లు తెలిసింది. హెచ్ఎండీఏ నిధులను క్యాబినెట్ అనుమతి లేకుండా చెల్లించారంటూ పురపాలకశాఖ కార్యదర్శి దానకిశోర్ ఇచ్చిన ఫిర్యాదుతో గతేడాది ఏసీబీ ఈ కేసు నమోదు చేసిన విషయం విదితమే.

# బీ అలెర్ట్

హైదరాబాద్, **సెప్టెంబర్25ప్రజావినికిడి** : తెలంగాణలో రానున్న రెండ్రోజులపాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలపై నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని, నిరంతరం జాగ్రత్తగా ఉండాలని అధికారులను రేవంత్ ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. అవసరమైతే లోతట్టు- ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు.అన్ని కాజ్ వేలను పరిశీలించాలని, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించటంతో పాటు-, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతోపాటు-, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదిలావుంటే హైదరాబాద్ నగరంలో మళ్లీ వర్షం మొదలైంది. గురువారం సాయంత్రం నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, బేగంపేట, ప్యాటీ-÷-న, పారడైజ్, సికింద్రాబాద్, కోఠి, అబిడ్స్, చాదర్ ఘట్, మలక్ పేట్ తదితర ప్రాంతాల్లో వాన పడింది. గత వారం రోజులుగా అకాశమంతా మబ్బులుగా ఉంటూ అక్కడక్కడ వర్షం కురుస్తోంది. ఇక రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చిరికలు జారీ చేసింది. ఈ క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి వర్షాలపై స్పందించారు. రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని జిల్లా కలెక్టర్లకు సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# రహదారిపై భారీ అక్రమ నిర్మాణం..

**నోటీసులు కూడా ఇవ్వని కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు..**

**ప్రజా ప్రతినిధుల పేరుతో భారీ వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు..**

**జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకోని జోనల్ కమిషనర్..**

**అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా.? అంతా సెటిల్మెంట్ లేనా.?**

**రాజకీయ నాయకుల పేరు చెప్పి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులు..**



**ప్రజావినికిడి,(నాచారం):** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతుంది. అధికారుల బాధ్యతారాహిత్యానికి సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ షెడ్లు,అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయని స్థానికులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నోటీసులు జారీ చేసి బిల్డింగ్ కూల్చివేతలు,సీజ్ చేయకుండా కాలక్షేపం చేయడం వెనుక లంచాలే కారణమా అంటూ స్థానికులు విమర్శిస్తున్నారు. పత్రికలో కథనాలు వచ్చిన స్పందించకపోవడంపై అధికారులు పూర్తి బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని జిహెచ్ఎంసి కి రావలసిన ఆదాయం వాళ్ల జేబుల్లోకి తీసుకొని జిహెచ్ఎంసిని నష్టలపాలు చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలో నరసింహ నగర్ (వివిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా) రహదారిపై పక్కింటి నెంబర్ 200, భారీ అక్రమ నిర్మాణం, అక్రమ సెల్లార్ అక్రమ అంతస్తులతో నిర్మాణం జరుగుతుంటే చర్యలు తీసుకోవలసిన మున్సిపల్ అధికారులు రాజకీయ నాయకుల వత్తుళ్లు వస్తున్నాయని చెప్పడం విస్మయాన్ని కలిగిస్తోంది. అక్రమాలకు రాజకీయ నాయకుల అండ ఉంటే అధికారులు చర్యలు తీసుకోరా.? మరి ప్రభుత్వ నిబంధనలు ఎందుకో అధికారులే చెప్పాలి. అధికారుల అవినీతి దాహానికి కాప్రా సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి సెక్షన్ ఆఫీసర్ లేకపోవడంతో ఇంచార్జ్ సెక్షన్ ఆఫీసర్ తూతూ మంత్రంగా విధులు నిర్వహించడం జరుగుతోందని దానికి తోడు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ అస్సలు పట్టింపులేని అధికారిగా వ్యవహరించడంతో నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

## 2000 వేల మొక్కలకు శ్రీకారం చుట్టిన లక్ష్మీదేవుని పల్లి బీజేపీ..

### ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని సేవ పక్వాడ్ జిల్లా కో కన్వీనర్ పసుపుల ప్రశాంత్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవుని పల్లి గ్రామంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా 2000 మొక్కలు నాటటానికి శ్రీకారం చుట్టారు ఇట్టి కార్యక్రమానికి బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య,పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి,హాజరై దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి భారతీయ జనతా పార్టీ లక్ష్మీదేవుని పల్లి సీనియర్ నాయకులు శివ కుమార్ గౌడ్ చేతుల మీదగా జండా ఆవిష్కరణ చేయటం జరిగింది ముఖ్య అతిథుల తో పాటు పాల్గొన్న కొందుర్గ్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఈసారి సత్యనారాయణ,
బోయ కురుమయ్య,బీజేపీ షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు భూషణ్ పటేల్,పరుఖ్ మండల అధ్యక్షులు పిట్టెల సురేష్,బీజేవైఎంరాష్ట్ర అదనపు కార్యదర్శి వంశీకృష్ణ,పద్మ కృష్ణయ్య,యాదయ్య కు గ్రామస్తులు అంత కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ,దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆలోచనలతో ప్రేరణ పొంది,ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి. వృక్షం ఉంటే వాయువు,నీరు,జీవం అన్నీ ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని మనందరి బాధ్యత అన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య మాట్లాడుతూ,ఈ మొక్కలు నేడు చిన్నగా ఉన్నా రేపు పెద్ద చెట్లుగా పెరిగి మనకు ప్రాణవాయువును ఇస్తాయి.భవిష్యత్ తరాలకు ఇది గొప్ప కానుక అవుతుంది.ప్రతి ఒక్కరూ మొక్కలను పిల్లలలా కాపాడాలి." అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,నవీన్, గోపాల్,శివ,అశోక్, మధు,గోపయ్య,చంద్రశేఖర్,నరేందర్,నర్సింలు,శ్రీనివాన్,రమేష్,గణేష్,మల్లేష్,రాజు,చందు,తదితర నాయకులు పాల్గొన్నారు.

## చివరి మనిషి వరకు సంక్షేమ ఫలాలు అందాలనేదే పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ సిద్ధాంతం

### ఘనంగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి

### దీన్ దయాల్ ఆశయాలను సాధించడమే భాజపా లక్ష్యం...ముఖ్య అతిథి అందే బాబయ్య






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కోరమోని హరిభూషణ్ పటేల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,షాద్ నగర్ అసెంబ్లీ ఇన్చార్జ్ శ్రీ అందే బాబయ్య హాజరై,ఉపాధ్యాయ ఆశయాలు,సిద్ధాంతాలు నేటి భారతీయ జనతా పార్టీ పాలనలో ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ,ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన పాలన అందిస్తోంది. ఇది ఉపాధ్యాయ అంత్యోదయ సిద్ధాంతం (చివరి మనిషి వరకు సంక్షేమ ఫలాల)ను కార్యరూపంలో పెట్టే దిశగా కృషి చేస్తోంది. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారుక్ నగర్ మండలం అధ్యక్షుడు పిట్టల సురేష్,షాద్ నగర్ పట్టణ ఉపాధ్యక్షులు మల్చలం రాము, ప్రధాన కార్యదర్శి జంబుల నర్సింలు,పట్టణ లీగల్ సెల్ కాసోజు శివ,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను సాధించడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని,ఆయన చూపిన మార్గదర్శకత్వం నేడు పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తోందని,మోడీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఉపాధ్యాయ సిద్ధాంతాల ప్రకారమే ఉన్నాయని తెలియజేశారు.

## మహ్మద్ ఇస్తియాక్ గుల్షానీ కి చల్లా నరసింహారెడ్డి శుభాకాంక్షలు




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహ్మద్ ఇస్తియాక్ గుల్షాని జన్మదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సరూర్‌నగర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీలోని లయోలా స్కూల్ ఆవరణలో జరిగిన వేడుకల్లో టీయుఎఫ్ఐడిసి చైర్మన్,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో హాజరై గుల్షానికి శాలువా కప్పి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాచల్లా మాట్లాడుతూ,గుల్షానీ నిరంతరం ప్రజల కోసం పోరాడుతున్న గొప్ప నాయకుడని,ఆయన నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి రాబోవు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షులు బోయిని శంకర్ యాదవ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిక్కుళ్ల శివప్రసాద్, నాయకులు నల్లంకి ధన్రాజ్ గౌడ్,కదారి యాదయ్య యాదవ్, మహిళా నాయకులు సుశీల,టి. భాస్కర్, ఇమ్రాన్ అలీ, అప్పారావు,సంతోష్, మహ్మద్ ఉసేన్,లడ్డు, అజీజ్,అసిఫ్,రవలి తదితరులు పాల్గొన్నారు.

## భూక్య ప్రకాష్ కు ఓయూ డాక్టరేట్

### అభినందించిన జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్,సిసిపి శ్రీనివాస్,జెడ్ సి రవి కిరణ్



**ప్రజావినికిడి,(ఓయూ)** :ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ ఎం.వి.కృష్ణారావు పర్యవేక్షణలో పరిశోధన గ్రంథం పూర్తిచేసినందుకు భూక్య ప్రకాష్ కు విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. భూక్య ప్రకాష్ "ఏన్ ఎక్స్పెరిమెంటల్ స్టడీ ఆన్ పెర్ఫార్మన్స్,స్ట్రెస్ స్ట్రైన్ బిహేవియర్ అండ్ మైక్రోస్ట్రక్చరల్ క్యారక్టరిస్టిక్స్ ఆఫ్ ఫైబర్ రిఇన్ఫోర్స్డ్ జియోపాలిమర్ కాంక్రీట్"అనే అంశంపై తన పీహెచ్.డి. పరిశోధన పూర్తి చేశారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం టౌన్‌కు చెందిన కిషన్,చంద్రి దంపతులకు జన్మించిన ప్రకాష్, ఖమ్మంలో బీ.టెక్ పూర్తిచేసి,అనంతరం హైదరాబాద్‌లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎం.టెక్ అభ్యసించారు. ప్రస్తుతం జిహెచ్ఎంసి సికింద్రాబాద్ సర్కిల్-29,టౌన్ ప్లానింగ్ విభాగంలో న్యాక్ సైట్ ఇంజనీర్‌గా సేవలందిస్తున్నారు. ప్రకాష్ డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సికింద్రాబాద్ జోన్ కమిషనర్ రవికిరణ్, చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్,డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు,టౌన్ ప్లానింగ్ ఏసిపి పావని, సిపి శ్రీనివాస్‌తో పాటు పలువురు అధికారులు,సిబ్బంది అభినందనలు తెలిపారు. తన డాక్టరేట్‌ను తల్లిదండ్రులు కిషన్, చంద్రి వారికి అంకితం చేస్తున్నట్లు డా. భూక్య ప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు,సహ విద్యార్థులు, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## రేడియల్ రోడ్ భూబాధితులకు అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



ప్రజావినికిడి,(పరిగి): వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం పూడూరు మండలంలోని రేడియల్ రోడ్ భూ బాధితులు పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు అనంతరం భూ బాధితులు మాట్లాడుతూ, రేడియల్ రోడ్డుకు సంబంధించిన అధికారితో మాట్లాడి ప్లానింగ్ ను మార్చాలనిఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన న్యాయం జరిగేలా చూడడం జరుగుతుందని భరోసా కల్పించారు. భూబాధితుల సమస్యలను క్షున్నంగా పరిశీలించి అధికారులతో సమన్వయం చేసి సమస్య పరిష్కారంనికి తీసుకువస్తానని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. బాధితులకు హామీ ఇచ్చారు

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనంతరం మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యం లభిస్తుందని, ఈ పథకం పేదల పాలిట వరం అని తెలిపారు. అదేవిధంగా కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు వరంలాంటిదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రతి పేద ప్రజలకు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,మాజీ డిప్యూటీ సర్పంచ్ సీతారాం,నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా నరసింహులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు



కొందుర్గులో జై బీమ్ క్రికెట్ టోర్నమెంట్ లీగ్ ప్రారంభోత్సవం

# ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

**- పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
క్రీడలుమానసిక,శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని,క్రీడలను జీవితంలో ఒక భాగంగా చేసుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండవచ్చని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.కొందుర్గు మండల కేంద్రంలో జై బీమ్ క్రికెట్ టోర్నమెంట్ లీగ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి ఆకుల మన్నయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్,మాజీ సర్పంచ్లు రామచంద్రయ్యా,నర్సింలు,బోయ శంకర్,నాయకులు ఎలికట్ట షేరి శ్రీనివాస్ రెడ్డి,దర్గా రామచంద్రయ్య, సున్నాల శ్రీనివాస్,అలిమ్ ఉత్తరాస్ పల్లి, షూకూర్,దుర్గని శ్రీను,విజయ్,నర్సింలు,చిట్యాల రవీందర్, కబీర్,క్రిష్ణ,బోయ ప్రశాంత్,ఇంద్రసేనారెడ్డి, చింటూ,లతీఫ్ ఆర్గనైజర్స్ పోమల సంజీవ,గుడిషా కిట్టు, వాసూరి,క్రీడా కారులు,టోర్నమెంట్ నిర్వాహకులు,గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉప ప్రధాని దేవిలాల్ 112వ జయంతి ఉత్సవం..

## నివాళులర్పించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత..







**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
చౌదరీ దేవీలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు
ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డీ) కుటుంబ సభ్యులంతా ఇక్కడ ఉన్నారు. ఉత్సాహంతో మీరంతా ఇక్కడ కూర్చుండటాన్ని నేను గమనించారు.ఇది దేవీలాల్ జయంతి ఉత్సవం కాదు..మన అభయ్ అన్నను ముఖ్యమంత్రి చేస్తామనే శపథం లా ఉంది
మేము తెలంగాణ నుంచి హర్యానా గురించి ఆలోచిస్తే ఒక విషయం గుర్తుకు వస్తుంది.దేవీలాల్‌ను ఉత్తరభారతీయులే కాదు దక్షిణాది రాష్ట్రాల్లోని ప్రతి రైతు ప్రేమిస్తాడు.దేవీలాల్ తన రాజ్ఞనీజ్ఞతతో రైతుల కోసం చాలా చేశారు. దీనిపై దక్షిణభారతంలోనూ చర్చిస్తారు.దేవీలాల్ సామాన్య కార్యకర్తల నుంచి పెద్ద నేతల వరకు అందరినీ కలుస్తారనే అనే పేరు ఉంది..దేవీలాల్ మన మధ్య లేరు కానీ దేశంలో ప్రస్తుతం రైతుల దుస్థితి చూస్తే ఆయన ఆత్మఘోషిస్తుంది.
దేశంలో ఇక్కడ రాష్ట్రంలో ఉన్నది రైతు వ్యతిరేక ప్రభుత్వాలని, రైతులకు నష్టం చేసే విధానాలను తీసుకుంటున్నాయి
రైతులను,పేదలను, మహిళలను చాలా ఏళ్ల పాటు జైలులో ఉంచారు.బీజేపీని ఇక్కడ గద్దె దించే సమయం ఆసన్నమైంది.హర్యానాలో వ్యవసాయానికి ఇచ్చే కరెంట్‌పై 35 శాతం ఛార్జీలు రాష్ట్ర ప్రభుత్వం పెంచింది.
అభయ్ అన్నకు నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను.ఈ రాష్ట్రంలోని రైతులంతా మీకోసం ఎదురుచూస్తున్నారు. మీరు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో రైతులందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని వాగ్దానం చేయండి.
కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు ఇచ్చింది.అది వారికి ఎంతో మేలు చేసింది.
హర్యానాలో రైతులు దుఃఖంలో ఉన్నారు. మేము ఓబీసీల హక్కుల కోసం పోరాడుతుంటే మాకు మద్దతుగా అర్జున్‌సింగ్ తెలంగాణకు వచ్చారు. ఈ సందర్భంగా నేను ఓం ప్రకాశ్ చౌతాలాను కూడా యాది చేసుకుంటాను.
అందరి హృదయాలను గెలుచుకునేలా ఆయన మాటలు ఉంటాయి. ఇది మనం ఆయన నుంచి నేర్చుకోవాలి.
అభయ్ నేతృత్వంలోని ఐఎన్ఎల్‌డీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే సమయం ఆసన్నమైంది.

# సోలిపూర్, మొగిలిగిద్ద గ్రామాల్లో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..

**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి.. - కేశంపేట మాజీ ఎంపిపి రవీందర్ యాదవ్..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
అమ్మవారి ఆశీర్వాదంతో ప్రజలందరికీ అంతా శుభం జరుగుతుందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. అఖండ సంపదలను ఇచ్చి, ఆయురారోగ్యాలను ప్రసాదించి,సకల శుభాలను నెరవేర్చే ఆదిపరాశక్తి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాలుగో రోజు అమ్మలగన్న అమ్మ గురువారం రోజు కాత్యాయని దేవి రూపంలో దర్శనమిస్తుంది.షాద్ నగర్ నియోజకవర్గం లోని మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్, ఫరూక్నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నాలుగో రోజున కాత్యాయని మహాదేవి రూపంలో దర్శనమిస్తున్న అమ్మవారిని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి,కేశంపేట మాజీ ఎంపిపి రవీందర్ యాదవ్ గురువారం రోజు దర్శించుకున్నారు.
ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాజీ ఎంపిపి రవీందర్ కాత్యాయని రూపంలో దర్శనమిస్తున్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని మాజీ ఎంపిపి రవీందర్ యాదవ్ లను ఉత్సవ కమిటీ సాదరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి సకల శుభాల నొసగే కల్పవల్లి, ఆదిపరాశక్తి చల్లని చూపులతో కరుణ కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని,పాడి పంటలు సమృద్ధిగా కలగాలని,కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ అభివృద్ధి పథంలోకి రావాలని అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,నాయకులు ఎల్లికట్ట శేరిశ్రీనివాస్ రెడ్డి,వీరేశం గుప్తా, చందు నాయక్,వెంకటేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్,కిరణ్ గౌడ్,రమేష్ యాదవ్,బాల్ రాజ్, దినేష్ సాగర్,గుట్ట రాజు,అన్వారీ రాజు శ్రీనివాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఆర్ఆర్ బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం..

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఆర్ఎస్ ప్రవీణ్..**

**తెలంగాణ భవన్ లో కల్వకుర్తి,షాద్ నగర్ నియోజకవర్గాల ఆర్ఆర్ఆర్ బాధితులతో సమావేశం..**




**ప్రజావినికిడి ,(హైదరాబాద్):**
ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ వల్ల నష్టపోతున కల్వకుర్తి,షాద్ నగర్ నియోజకవర్గాలకు చెందిన బాధితులు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నాయకులను కలిశారు.ఆర్ఆర్ఆర్ వల్ల రైతులు నష్ట పోకుండా ఆర్ఆర్ఆర్ బాధితుల పక్షాన బీఆర్ఎస్ అవసరమైన పోరాటం చేస్తుందని వారికీ న్యాయం చేయడానికి ఎక్కడికైనా వస్తుందని శాస్త్రీయబద్ధమైన అలైన్‌మెంట్ జరిగేదాకా బీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని రీజినల్ రింగ్ రోడ్డు బాధితులు తమ డిమాండ్లను సాధించుకోవడానికి ఐకమత్యం ప్రదర్శించాలని సూచించారు.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఆర్ఎస్ ప్రవీణ్,ఉప్పల వెంకటేష్,కొందుర్గు రామక్రిష్ణ బీఆర్ఎస్ నాయుకులు పాల్గొన్నారు.




# ఎసిబికి చిక్కిన మోమిన్ పేట వ్యవసాయాధికారి

**వికారాబాద్/సెప్టెంబర్ 25:ప్రజావినికిడి,**



మోమిన్ పేట్ మండల వ్యవసాయ శాఖ అధికారి భూపతి జయశంకర్, ఫర్టిలైజర్ షాప్ అనుమతుల కోసం లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఒక ఫర్టిలైజర్ షాప్ లైసెన్స్ కోసం జయశంకర్ లంచం డిమాండ్ చేశారు. మొదటగా రూ. లక్ష ఇవ్వాలని డిమాండ్ చేయగా, చివరికి రూ. 75 వేలకు అంగీకరించారు. లైసెన్స్ అనుమతులు ఇచ్చిన తర్వాత, మొదటి విడతగా రూ. 50 వేలు లంచం తీసుకుంటు-న్న సమయంలో ఏసీబీ అధికారులు అతన్ని పట్టుకున్నారు. వికారాబాద్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ ఈ వివరాలను వెల్లడించారు. అవినీతికి వ్యతిరేకంగా ఏసీబీ అధికారులు చేపట్టిన ఈ ఆపరేషన్‌లో జయశంకర్‌ను అరెస్టు చేసి తదుపరి చర్యల కోసం తరలించారు. ప్రభుత్వ శాఖలలో లంచం తీసుకోవడం నేరం అని, అటు-వంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు హెచ్చరించారు.


# అంగన్‌వాడీలకు దసరా సెలవులు

## తొలిసారి 8 రోజుల పాటు మంజూరు

హైదరాబాద్, **సెప్టెంబర్ 25:ప్రజావినికిడి,**రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నెల 27 నుంచి అక్టోబర్ 4 వరకు ఎనిమిది రోజుల పాటు- దసరా సెలవులు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అంగన్వాడీల చరిత్రలో తొలిసారిగా దసరా సెలవులు ఇవ్వడం ఇదే ప్రథమం. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే దసరా, బతుకమ్మ పండగలు జరుపుకునే విధంగా దసరా సెలవులు మంజూరు చేయాలని ఐఎన్టీయూసీ అనుబంధ తెలంగాణ స్టేట్ ఇందిరా ప్రియదర్శిని అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బి.అన్నపూర్ణ, ఇతర ప్రతినిధుల బృందం మంత్రి సీతక్కను ప్రత్యేకంగా కలిసి ఇటీ-వల విజ్ఞప్తి చేశారు. వీరి విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి సీతక్క సెలవులు మంజూరు చేయించారు. ఈ మేరకు 27 నుంచి అక్టోబర్ 4 వరకు దసరా సెలవులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది..

**ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..**



**బాధితురాలు నిర్మల కు 2,00,000 రూపాయల ఎల్.ఓ.సీ.ఆందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి**

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ నందు నివాసం ఉండే నిర్మల కీళ్ల నొప్పులకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ,పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో భారస నాయకులు శ్రీనివాస్ గౌడ్,సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,ప్రతీక్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ,అంతి రెడ్డిగూడ, శ్రీనివాసులగూడలలో

# దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు

**-ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి..**



**ప్రజావినికిడి,(నందిగామ):** నందిగామ మండల కేంద్రంలో,అంతి రెడ్డిగూడ శ్రీనివాసుల గూడలలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గురువారం సాయంత్రం పూజా కార్యక్రమాలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, భక్తిశ్రద్ధలతో దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని,అమ్మ వారి చల్లని చూపు నియోజకవర్గ ప్రజాలందరిపై ఉండాలని అన్నారు. గ్రామదేవతలను పూజించడం, ఆరాధించడం మన హిందూ సంస్కృతి ఆనవాయితీని అన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ దుర్గామాత శివాజీ యూత్ సభ్యులు,మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవీందర్, నందిగామ డిప్యూటీ సర్పంచ్ మేక్కొండ కుమార్,కుమ్మరి క్రిష్ణ,శ్రీనివాస్ రెడ్డి,రామ్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,గడ్డల యాదగిరి,దేపల్లి శ్రీశైలం గౌడ్,వడ్ల వేదం,గుండాల ఆంజనేయులు,గడ్డల శ్రీశైలం,అంబటి అంజయ్య,ఎంబడి మహేష్, గడ్డల మహేందర్,ఎంబడి అనంత్,గడ్డల రాజ్ గట్టుపల్లి వెంకటేష్,శివప్ప,దినేష్ సాగర్,గుట్ట రాజు,అన్వరీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు బాసటగా ఇందిరమ్మ ఇండ్ల కాల్ సెంటర్

**పంచాయితీ కార్యదర్శి సస్పెన్షన్.. మరొకరిపై విచారణ..**

**ఇందిరమ్మ కమిటీ సభ్యునిపై క్రిమినల్ కేసు నమోదు..**

**ఫిర్యాదు చేసిన 24 గంటల్లోపే చర్యలు..**

**పేదోడి నుంచి పైసా వసూల్ చేసినా సహించేది లేదు..**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విషయంలో ఎటువంటి అవినీతి, అక్రమాలకు చోటు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న గట్టి చర్యలు ప్రజలను చైతన్యపరుస్తున్నాయి. అందుకే ఏ చిన్న సమస్య వచ్చినా లబ్దిదారులు ఏమాత్రం సంకోచించకుండా ఇందిరమ్మ ఇండ్ల కాల్ సెంటర్ ను ఆశ్రయిస్తున్నారు.ఈ కాల్ సెంటర్ బాధితులకు బాసటగా నిలుస్తోంది.

కాల్ సెంటర్ నెంబర్ 1800 599 5991కు ఫిర్యాదు వచ్చిన గంటల్లోనే సదరు ఫిర్యాదులు, సమస్యలపై అధికారులే నేరుగా రంగంలోకి దిగి తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. కాల్ సెంటర్ కు వచ్చే ఫిర్యాదులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతిరోజు తన కార్యాలయానికి తెప్పించుకొని పరిశీలిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల మంజూరులో లంచాలు అడుగుతున్న అధికారులపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఫిర్యాదు వచ్చిన 24 గంటల్లోనే బాధితులకు న్యాయం చేసి సంబంధిత అధికారులపై చర్యలు చేపడుతున్నారు. డబ్బుల కోసం పేదలను వేధిస్తే ఫిర్యాదు చేసిన 24 గంటల్లో విచారణ జరిపి క్రిమినల్ కేసుల నమోదు చేస్తామని అధికారులు, ఇందిరమ్మ కమిటీలను హెచ్చరించారు. మంత్రిగారు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ కాల్‌సెంటర్ లో నమోదయ్యే ఫిర్యాదులపై విచారణ జరుగుతోంది.ఇప్పటికే పలువురు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కార్యదర్శులపై వేటు పడింది.
తాజాగా కొంతమంది ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఫిర్యాదులను గమనిస్తే..వారికి కాల్ సెంటర్‌పై ఎంత నమ్మకం ఏర్పడిందో అర్థమవుతుంది. అంతేగాక ఓ లబ్దిదారు ఏకంగా పోలీసు స్టేషన్‌లోనే ఇందిరమ్మ కమిటీ సభ్యునిపై ఫిర్యాదు చేయడం కూడా వారిలో పెరిగిన ఆత్మస్థైర్యానికి నిదర్శనంగా నిలిచింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి..

### పంచాయితీ కార్యదర్శిపై ఫిర్యాదు

సంగారెడ్డి జిల్లా నిజాంపేట, ఏదులతండాకు చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారు అంగోత్ తులసీభాయి నేరుగా హౌసింగ్ కార్పొరేషన్‌లోని కాల్ సెంటర్ కు ఫోన్ చేసి తన ఇల్లు నిర్మాణం పునాదుల వరకు పూర్తయిందని అయితే అంతవరకు ఫోటో తీసి పంపడానికి గాను పంచాయితీ కార్యదర్శి పి.మహబూబ్ అలీ 10 వేల రూపాయిలు డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇప్పటికే తాము 5వేల రూపాయిలు ఇచ్చామని అయినప్పటికీ ఇంటి పునాదుల ఫోటోను అప్‌లోడ్ చేయలేదని ఫిర్యాదు చేశారు. విచారణలో ఫోన్ పే ద్వారా అతనికి డబ్బులు చెల్లించినట్లు అధికారుల విచారణలో తేలింది.

### మరో కార్యదర్శిపై కూడా

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మండలం మాజిద్‌పూర్ కు చెందిన కల్లె సత్యాలు అనే ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారు నేరుగా కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి తమ పంచాయితీ కార్యదర్శి రాఘవేంద్ర పలు రకాలుగా సమస్యలు సృష్టించి వేధిస్తున్నారని,20 వేల రూపాయిలు లంచంగా ఇవ్వమని డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఇల్లు బేస్‌మెంట్ వరకు పూర్తయిందని, ఇప్పుడు గ్రామ పైప్‌లైన్‌కు అడ్డంగా ఉందని చెప్పి ఇంటి ఫోటో కూడా తీయకుండా వేధిస్తున్నారని ఆమె కాల్‌సెంటర్‌కు తెలిపారు. 2నెలలుగా నరకం అనుభవిస్తున్నామని, తమ కుటుంబం ఆత్మహత్య చేసుకుంటామని చెబితే అలాగే చేస్కోండి అంటూ సమాధానమిస్తున్నారని ఆమె తెలిపారు. దీనిపై అధికారులు లోతైన విచారణ జరుగుతున్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారు ఫిర్యాదు.. కేసు నమోదు

నాగర్ కర్నూలు జిల్లా తాండూరు మండలం సిర్సవాడ గ్రామానికి చెందిన ఏదుల భీమమ్మ అనే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారు చేపట్టిన ఇంటి నిర్మాణానికి అడ్డుపడుతూ, ఆమెను బెదిరించి డబ్బు వసూలు చేసినట్లు అందిన ఫిర్యాదుపై స్థానిక పోలీసుల కేసు నమోదు చేశారు. ఆమె ఫిర్యాదులోని వివరాల ప్రకారం భీమమ్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరుకాగా ఆమె బావ ఏదుల నారాయణ తన భార్య పిల్లలతో కలిసి ఇంటి నిర్మాణాన్ని అడ్డుపడ్డారు. నారాయణకు అండగా నిలిచిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చిక్కోంద్ర మల్లేష్ జోక్యం చేసుకొని 25వేల రూపాయిలను డిమాండ్ చేశాడు. దీంతో భయపడిన భీమమ్మ 10 వేల రూపాయిలను మల్లేష్‌కు ఇచ్చారు. అయినప్పటికీ ఏదుల నారాయణకు మల్లేష్ మద్దతుగా నిలిచి తనను మోసం చేశారని,తన ఇంటి నిర్మాణానికి అడ్డుపడుతున్నందున వీరందరిపై తగు చర్యలు తీసుకోవాలని భీమమ్మ తాండూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.విచారణ జరిపిన పోలీసులు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మల్లేష్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు.

### పేదోడి నుంచి పైసా వసూలు చేసిన క్షమించేది లేదు.. మంత్రి పొంగులేటి

పేదవాడి సొంతింటి కలను నెరవర్చే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు. చెల్లింపుల విషయంలో అవినీతికి పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని పేదవాడి నుంచి పైసా వసూలు చేసిన సహించబోమని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుంచి లంచం డిమాండ్ చేసిన సంగారెడ్డి జిల్లాలోని పంచాయితీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా మాజిద్‌పూర్ గ్రామ కార్యదర్శిపై లోతైన విచారణకు ఆదేశించామన్నారు.
అలాగే నాగర్ కర్నూల్ జిల్లా తాండూరు మండలంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడిపై క్రిమినల్ కేసు నమోదు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు లబ్దిదారుల నుంచి లంచం అడిగే ఇందిరమ్మ కమిటీ సభ్యులను తక్షణం కమిటీ నుంచి తొలగించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులను ఇప్పటికే ఆదేశించామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పేదలను ఇబ్బందిపెట్టి డబ్బుల వసూళ్లకు పాల్పడితే ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే చర్యలు తీసుకుంటామని కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదును తక్షణం ఆయా జిల్లా కలెక్టర్, ఎస్పీకి పంపడంతోపాటు సచివాలయంలోని తన కార్యాలయానికి కూడా పంపించాలని అధికారులకు సూచించామని వివరించారు. ఇటువంటి ఫిర్యాదులపై తమ కార్యాలయం కూడా మానిటరింగ్ చేస్తుందని తెలిపారు. లంచమడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 18005995991కు కాల్ చేసి వివరాలను తెలియజేస్తే 24 గంటల్లో యాక్షన్ తీసుకుంటామని భరోసా ఇచ్చారు.గత ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి పట్టించుకోలేదు,కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నాకూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో పేదల నుంచి డబ్బులు డిమాండ్ చేయడం బాధాకరం, బాధితులునిర్భయంగా ఇందిరమ్మ కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేయాలని,ఫిర్యాదు చేస్తే దోషులను వదిలిపెట్టబోమని అన్నారు.

---

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో నివాళులు అర్పించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
అంత్యోదయ,ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త,అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు,భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో చిత్రపటానికి బీజేపీ నాయకుడు గూడూరు నారాయణ్ రెడ్డి కార్యకర్తలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ప్రవేశపెట్టిన అంత్యోదయ సిద్ధాంతం అంటే చివరి మనిషి ముందుకు రావడం.పేదలు, బలహీన వర్గాలు, గ్రామీణ ప్రజలు, కూలీలు, రైతులు లాంటి ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు లభించడం ఆయన కల.నేటి రాజకీయాలకు ఆయన చూపిన దార్శనిక ఆలోచన స్ఫూర్తి.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉపాధ్యాయ్ స్ఫూర్తితోనే వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రతిపాదించారు.పేదల కోసం ఉజ్వల, ఆయుష్మాన్ భారత్, జనధన్, పీఎం%-%ఆవాస్, పీఎం%-%కిసాన్,డిజిటల్ ఇండియా వంటి అనేక పథకాలు అంత్యోదయ ఆలోచనకు ఆచరణ రూపాలు.
ఉపాధ్యాయ్ ఏకాత్మ మానవవాదం మన దేశానికి ప్రత్యేకమైన ఆర్థిక%-%సామాజిక మార్గదర్శక తత్వం. ఇది కేవలం సిద్ధాంతం కాదు,సమాజానికి సమగ్ర అభివృద్ధి అందించే ఆచరణాత్మక మంత్రం.ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే మన దేశం నిజమైన అర్థంలో సమగ్ర,సమానతా సమాజంగా రూపుదిద్దుకుంటుంది. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ గారి జయంతి మనకు ఒక స్మరణ దినం మాత్రమే కాక,ప్రేరణా దినం కూడా ఆయన ఆలోచనలను ప్రతి కార్యకర్త, ప్రతి ప్రజా ప్రతినిధి జీవితంలో ఆచరణలో పెట్టడం ద్వారానే దేశం ముందుకు సాగుతుంది అని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు.

---

## రూ.5.30 లక్షల రూపాయల నిధులతో సెవరేజి పైప్ లైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్





**ప్రజావినికిడి,(అంబర్‌పేట్): సెప్టెంబర్ 25,**
అంబర్ పెట్ డివిజన్ పటేల్ నగర్ రాజయ్య గల్లీలో రూ 5.30 లక్షల రూపాయల నిధులతో సెవరేజి పైప్ లైన్ పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం స్థానిక బస్తీ ప్రజలతో కలిసి పటేల్ నగర్ లో పర్యటించి వీధి దీపాలు,విద్యుత్ వైర్ల సమస్య,చెట్ల కొమ్మల సమస్యలను పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులను పిలిచి సత్వరం సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తక్షణం తొలగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జీఎం. శ్రీధర్,డీజీఎం విష్ణు వర్ధన్,ఏఈ ప్రదీప్ కుమార్,వర్క్ ఇన్స్పెక్టర్స్ దుర్గ, రమేశ్,జిహెచ్ఎంసి సిబ్బంది నరసింహ, విద్యుత్ సిబ్బంది సాయి,ఎస్ఎఫ్ఏ భాస్కర్,ఆర్టికల్చర్ లక్ష్మణ్ స్థానిక బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

---

## రైతుల భూహక్కులకు మొదటి ప్రాధాన్యం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పెనుబల్లి మండలం ముత్తగూడెం వద్ద ఎంట్రీ అండ్ ఎగ్జిట్ వద్ద గ్రీన్ ఫీల్డ్ హై వే పనుల పరిశీలన..





**ప్రజావినికిడి, (హైదరాబాద్):**
పెనుబల్లి ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ప్రాజెక్ట్ పరిధిలో భూములు కోల్పోయే రైతుల బాధను ప్రభుత్వం సున్నితంగా పరిగణిస్తోందని పేర్కొన్నారు.వారి భూ హక్కులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు.

**హైవే పనుల పరిశీలన**
మంత్రి శ్రీనివాస రెడ్డి పెనుబల్లి మండలం ముత్తగూడెం వద్ద హైవే పనులను ఎంట్రీ%-%ఎగ్జిట్ ప్రాంతంలో గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికే ఇచ్చిన ధరకు అదనంగా 12 శాతం నష్టపరిహారం రైతుల డిమాండ్ ప్రకారం చెల్లించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులను ఆదేశించారు.

**మిగిలిన ముక్కల భూములకూ నష్టపరిహారం**
హైవే నిర్మాణంలో ముక్కలుగా మిగిలిన రైతు భూములకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని మంత్రి సూచించారు.రైతుల సాగు ప్రక్రియకు ఇబ్బంది కలగకుండా సర్వీస్ రోడ్లను నిర్మించాలని ఆదేశించారు.అలాగే అవసరమైన మేర డ్రెయిన్‌లను కూడా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి,వైరా ఎమ్మెల్యే రాం దాస్ నాయక్,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎన్‌హెచ్ఏఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## ఉప్పల్ భాగాయత్ లో నూతనంగా ఎస్ ఆర్ బోటిక్ షాప్ ఘనంగా ప్రారంభోత్సవం..




**ప్రజావినికిడి,(ఉప్పల్):**
ఉప్పల్ భాగాయత్ లోనూతనంగాఎస్ ఆర్‌బోటిక్ షాప్ ను ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బిజెపి నాయకురాలు నూకల పద్మా రెడ్డి విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు.షాప్ నిర్వాహకులు నూకల పద్మారెడ్డికి శాలువతో సన్మానించి శుభాభివందనాలు తెలిపారు.పద్మా రెడ్డి మాట్లాడుతూ,ఈ యొక్క షాప్ రాబోవు రోజుల్లో ఉన్నత స్థితికి ఎదగాలని మనసారా కోరుకుంటూన్నాను అని ఆమె అన్నారు.షాప్ నిర్వాహకులు స్వాతి రెడ్డి మాట్లాడుతూ,ఈ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం స్వాతి రెడ్డి మాట్లాడుతూ, మా యొక్క షాపు లో ప్రత్యేకమైన ఆకర్షితమైన మహిళలకు సంబంధించిన అన్ని రకములైనటువంటి సారీస్,డిసిగ్నర్ కుర్తాస్,ఎలిజెంట్ సల్వార్స్‌మాడ్రన్ డ్రెస్సెస్‌కస్టమ్ బ్లౌజెస్ ప్రీమియం బెడ్ షీట్స్, క్వాలిటీతో ప్రజలకు మంచి దుస్తులను అందిస్తామని సరసమైన ధరలతో ప్రజలకు నాణ్యమైన దుస్తులను అందిస్తామని కావున ఈ ప్రాంత ప్రజలు మా యొక్క షాప్ కు విచ్చేసి పర్చేస్ చేయగలరని ఈ సందర్భంగా షాప్ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వాతి రెడ్డి,నూకల పద్మా రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి బంధుమిత్రులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సత్యమెప్పుడూ కఠినమే!



తిరుమల, **సెప్టెంబర్ 25:ప్రజావినికిడి,** సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే- వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. ఎందుకంటే అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా- చేయగలిగిందేమీ ఉండదు. మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. ఎవరో రావాలని, ఏదో చేయాలని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.

# స్వదేశీ వస్త్రాలనే వాడండి : ఎంపీ లక్ష్మణ్



హైదరాబాద్ **సెప్టెంబర్ 25:ప్రజావినికిడి,** దేశం అన్ని రంగాల్లో మరింతగా రాణించాలంటే స్వదేశీ వస్త్రాలనే ఉపయోగించాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కోరారు. దిన్ దయాళ్ ఉపాధ్యయ జయంతి సందర్భంగా లక్ష్మణ్ నివాళు లర్పించారు. గురువారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. దిన్ దయాళ్ ఉపాధ్యాయ ఇచ్చిన సందేశాన్ని మోదీ సాకారం చేస్తున్నారని తెలిపారు. ప్రధాని జన్ ధన్ ఖాతాలు తెరిపించి బ్యాంకులకు చేరువ చేశారని.. దిక్కు లేని వారికి మోదీ దిక్కయ్యారని చెప్పుకొచ్చారు. 4 కోట్ల మందికి ఆవాసం నిర్మించారన్నారు. మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు.. అనేక కార్యక్రమాలు తీసుకువచ్చారని ఎంపీ పేర్కొన్నారు. ఇతర దేశాలపై ఆధారపడకూడదని స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని పిలుపు ఇచ్చారన్నారు. అక్టోబర్ 2న చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి.. చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో భారతదేశాన్ని అభివృద్ధిలో 4వ స్థానానికి మోదీ తీసుకువచ్చారని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేసే వస్తువులపై జీఎస్టీ తగ్గించారని.. గొప్ప సంస్కరణ తీసుకువచ్చారని కొనియాడారు. అమెరికా లాంటి దేశాలు టారిఫ్ పేరిట ఇబ్బందులు పెడుతున్నా.. దేశంలో అనేక స్టార్టప్ సంస్థలు తీసుకువస్తున్నారని అన్నారు. సేవ పక్వడలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. 2047 వరకు దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే స్వదేశీ వస్త్రాలు ఉపయోగించాలని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసులో ఈడీ ఎంటర్






హైదరాబాద్, **సెప్టెంబర్ 25:ప్రజావినికిడి,** సరోగసి పేరుతో పిల్లల ట్రాఫికింగ్‌కు పాల్పడిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన ఈ కేసులోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రవేశించింది. హైదరాబాద్ పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు ఫైల్ చేసింది. సంతానం లేని దంపతుల నుంచి సరోగసి పేరుతో డాక్టర్ నమత్ర భారీగా నగదు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో ఆమెను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. అబార్షన్ కోసం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లల్ని డాక్టర్ నమ్రత కోనుగోలు చేసేవారు. అనంతరం సరోగసి ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్ద ఎత్తున నగదు వసూలు చేశారు. నాలుగేండ్లలో దాదాపు రూ.500 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్లు ఆధికారులు గుర్తించారు. సికింద్రాబాద్‌తోపాటు విశాఖపట్నంలో ఫెర్టిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసిన డాక్టర్ నమత్ర.. ఏజెంట్ల సాయంతో గర్భస్రావం చేయించుకోవాలని దవాఖానకు వచ్చే పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని ఈ దందా కొనసాగించారు. ఈ నేపథ్యంలో డాక్టర్ నమ్రతను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు.

# అమ్మవారికి వేడుకగా కుంకుమార్చనలు

## శరన్నవరాత్రి వేళ తరలివచ్చిన మహిళలు



విజయవాడ, **సెప్టెంబర్ 25:ప్రజావినికిడి,**

హిరణ్యవర్ణాం హరిణీమ్ అంటూ అమ్మవారిని భక్తులు విశేషంగా అర్చిస్తున్నారు. దసరా నవరాత్రుల వేళ బెజవాడ దుర్గమ్మకు పద్మప్రియే, పద్మినీ పద్మ హస్తే, పద్మాలయే అంటూ పూజలు చేస్తున్నారు. దుర్గమ్మ అనుగ్రహం కోసం కుంకుమార్చనలు, లలితా సహస్రనామ పారాయణాలు చేస్తున్నారు. బెజవాడ కనకదుర్గమ్మకు పసుపు- కుంకుమలంటే ఎంతో ప్రీతికరం... అందుకే అమ్మవారి ఆరాధనలు, కుంకుమ పూజలకు ఎంతో విశిష్టత ఉంది... ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన దుర్గమ్మ సన్నిధిలో అనునిత్యం కుంకుమ పూజలు జరుగుతునే ఉంటాయి....దసరా ఉత్సవాల్లో మరింత విశేషంగా ఈ పూజలు ఏర్పాటు- చేశారు. ప్రతిరోజు బృందాలుగా సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. మహామండపం ఆరో అంతస్తులో ఆలయ అర్చకస్వాములు ఉభయదాతలతో కుంకుమార్చనలు చేయించారు. భక్తులు విశేష సంఖ్యలో కుంకుమ పూజలకు తరలి రావడంతో దేవస్థాన అధికారులు పూజలకు ఏర్పాట్లు- చేశారు. అమ్మవారి ప్రీత్యర్థం భక్తులు కుంకుమ పూజలు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. మహా మండపం ఆరో అంతస్తులో ఉభయ దాతలు పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. సౌభాగ్య ప్రధాయిని అయిన అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించడం వల్ల మహిళలు ఆజన్మాంతం సకల సౌఖ్యాలతో దీర్ఘ సుమంగళిగా వర్ధిల్లుతారని వేద పండితులు వివరించారు. పెద్దసంఖ్యలో ఉభయదాతలతో పాటు తమ భక్తప్రపత్తులు చాటుకున్నారు.. కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

# శ్రీశైలం,సాగర్‌లకు పెరుగుతున్న పర్యాటకులు

## పూర్తిస్థాయికి రెండు జలాశయాలు -ఆయకట్టు రైతుల్లో ఆనందం



నాగార్జునసాగర్, **సెప్టెంబర్ 25:ప్రజావినికిడి,**
నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా ప్రాజెక్టు నిండుకుండలా దర్శనిమిస్తోంది. చాలాకాలం తరవాత మళ్లీ జలకళ సంతరించడంతో పర్యాటకుల రాక పెరిగింది. పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులలు కాగా 587 అడుగుల వద్ద నిలకడగా ఉండేలా చూస్తున్నారు. దీంతో నిండుకుండ ను తలపిస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దాదాపు పూర్తిస్థాయిలో నిండడంతో తిలకించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. శ్రీశైలం జలాశయం కూడా నిండుకుండలా మారింది. ఎగువన వర్షాలతో మరింతగా వరదవచ్చి చేరుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఉద్యోగులు, విదేశీయులు నందికొండకు తరలిరావడంతో లాంచీ స్టేషన్, బుద్ధవనం, నాగార్జునకొండ పరిసర ప్రాంతాలు పర్యాటకులతో కిటకిట లాడాయి. చాలా మంది పర్యాటకులు నాగార్జునకొండకు వెళ్లేందుకు ఆసక్తి కనబర్చగా
అందుకు అనుగుణంగా తెలంగాణ టూరిజంశాఖ లాంచీలను నడిపించింది. నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకోవడం, ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. కృష్ణా పరివాహక ప్రాజెక్టులు అన్ని నిండుకుండలా మారి జలకళను సంతరించుకున్నాయి. నాగార్జునసాగర్ రిజర్వాయర్ గరిష్ట స్థాయికి చేరినందున ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరందించే అవకాశం ఉంది. సాగర్ నిండడంతో రిజర్వాయర్ పరిధిలో మత్స్యకార్మిక కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిజర్వాయర్‌లోకి సమృద్ధిగా వచ్చి చేరిన కృష్ణమ్మ చూసి సంబుర పడుతున్నారు. సాగర్ లోతట్టు ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పర్చుకున్న గంగపుత్రులతో పాటు, చేపల వృత్తే జీవనాధారంగా మత్స్యకారులు ఉత్సాహంగా చేపల వేటకు ఉపక్రమిస్తున్నారు. ఇరవైకి పైగా మర బోట్లు, పుట్టీలు ఉండగా వాటిల్లో చేపల వేటకు వెళ్తారు. కుటుంబ సభ్యులంతా ఇదే వృత్తిపై ఆధారపడి నిత్యం రూ.వేలల్లో ఆదాయం పొందుతారు. వేటాడిన చేపలు కేరళ, కోల్‌కత్తా తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. లోతట్టు ప్రాంతం వెంట జీవనం సాగిస్తున్న గిరిజనం సైతం చాలావరకు చేపల వేటను వృత్తిగా చేసుకుని బతుకుదెరువును సాగిస్తున్నది. ప్రభుత్వం వీరికి కూడా లైసెన్స్‌లు జారీచేసి ప్రభుత్వం పరంగా చేయూతనిస్తోంది. సాగర్ నిండటంతో గిరిజనులకు సైతం ఉపాధి మెండుగా కలుగుతున్నది. కృష్ణా నదిలో మత్స్యకారులు ఏడాదిలో 300 రోజులపాటు చేపల వేటను కొనసాగిస్తారు. గతకొంతకాలం చేపలవేటకు దూరమైన మత్స్యకారులు రిజర్వాయర్‌లోకి భారీగా వచ్చిన నీటితో తిరిగి చేపల వేటకు సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం గతేడాది రిజర్వాయర్‌లోకి భారీగా చేప పిల్లలను వదలడం.. అవి పెరిగి పెద్దవ్వడంతో పుష్కలంగా ఆదాయం వస్తుందని వారు చెబుతున్నారు.

# ఉల్లిధరలతో కర్నూలు రైతు దిగాలు

## సాగు పెరిగినా..దక్కని గిట్టుబాటు ధరలు



కర్నూలు **సెప్టెంబర్ 25:ప్రజావినికిడి,** రాష్ట్రంలో ఉల్లి ఘాటు క్రమంగా పెరగాల్సిన ప్రస్తుత సీజన్‌లో రైతులు దిగాలు పడ్డారు. ధరలతో సామాన్యులు బెంబేలెత్తుతున్నా, రైతులకు మాత్రం గిట్టుబాటు కావడం లేదు. 1200కు క్వింటా అని ప్రభుత్వం చెప్పినా ఆ ధరలు కూడా రావడం లేదంటున్నారు. గత కొన్ని రోజులుగా ధరలు పతనం అవుతున్నాయి. ఇటీవల 25 రూపాయలు ఉన్న ధరలు ఏకంగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలి వర్షాల కారణంగా ఉల్లి సరఫరా ఆగిపోయిందని అంటున్నారు. గతేడాదితో పోలిస్తే మార్కెట్‌లకు 4-5 వేల క్వింటాళ్ల మేర సరఫరా తగ్గిపోయింది. అయినా రైతులకు మాత్రం ధరలు దక్కడం లేదు. దీంతో హోల్‌సేల్ ధరే కిలో రూ. 20 నుంచి 25కి చేరింది. కర్నూలు జిల్లాలో మార్కెట్‌లోకి ఉల్లి ఈ యేడు భారీగా చేరింది. వర్షాల పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు అనుకున్నంత జరిగినా ధరలు మాత్రం పెరగడం లేదని అంటున్నారు. పొరుగు రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలు, వరదల కారణంగా దిగుబడి తగ్గడంతో ధర కొండెక్కుతుందని భావించారు. దీంతో ఇక్కడి రైతులకు డిమాండ్ వస్తుందని భావించారు. ఈ యేడు దేశంలో ఉల్లి సాగు విపరీతంగాపెరగడంతో ధరలు దిగివచ్చాయి. కేవలం పది రోజుల వ్యవధిలోనే కిలో ఉల్లి ధర రూ. 10 నుంచి రూ. 15 వరకు మాత్రమే అమ్ముడువతోంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో 20 రూపాయలు పలుకుతుండగా ఇది మరింత పెరిగే అవకాశం లేదు. రాష్ట్రంలో ప్రధానంగా ఉల్లి సాగు గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, వికారాబాద్, కొంతమేర కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో సాగవుతుంది. రాష్ట్రం నుంచి వస్తున్న ఉల్లితో పూర్తిస్థాయిలో అవసరాలు తీరే అవకాశం లేకపోవడంతో పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వచ్చేది. సాధారణంగా రాష్ట్ర మార్కెట్‌లకు మహారాష్ట్రలోని షోలాపూర్, ఔరంగాబాద్, నాసిక్, కర్ణాటకలోని శివమొగ్గ, రాయచూర్ ప్రాంతాలు, మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నుంచి దిగుమతులు ఉంటాయి. అలాగే ఏపీలోని కర్నూలు నుంచి కూడా ఉల్లి సరఫరా అవుతుంది. అయితే ఈ ఏడాది మహారాష్ట్ర, కర్ణాటకల్లో కురిసిన కుండపోత వర్షాలతో ఉల్లి సాగుకు భారీ నష్టం వాటిల్లింది. కానీ కర్నూలు రైతులు విపరీతంగా సాగు చేయడంతో దిగుబడులు పెరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉల్లి వ్యాపారులు నిల్వలు పెంచడంలేదు. మొత్తంగా దిగుబడులు పెంచిన కర్నూలు రైతులు ధరలు లేక డీలా పడ్డారు.

# అసెంబ్లీ సమావేశాలకు ఎమ్మెల్యేల డుమ్మా...

**ఫోన్లు చేసి పిలిపించాలని విప్ లను ఆదేశించిన సీఎం చంద్రబాబు**

**అసెంబ్లీ సమావేశాలకు ఎమ్మెల్యేల గైర్హాజరుపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం**

**సమావేశం మొదలైనప్పుడు సభలో కేవలం 30 మంది సభ్యులే హాజరు**

**గైర్హాజరైన ఎమ్మెల్యేలను ఫోన్లు చేసి పిలిపించిన చీఫ్ విప్**

**వచ్చినవారిలోనూ కొందరు మధ్యలోనే వెళ్లిపోవడంతో సీఎం అసహనం**

**సభ్యులు పూర్తి స్థాయిలో హాజరు కావాలని స్పీకర్ కూడా హెచ్చరిక**

**కూటమి ఎమ్మెల్యేలు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని చంద్రబాబు ఆదేశం**



**సెప్టెంబర్ 25:ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలకు సభ్యులు సరిగా హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు ఎమ్మెల్యేల గైర్హాజరు, వచ్చినా మధ్యలోనే వెళ్లిపోతున్న తీరుపై ఆయన తీవ్ర అసహనం ప్రదర్శించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సభలో సభ్యుల బాధ్యతారాహిత్యాన్ని సహించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు.
వివరాల్లోకి వెళితే, శాసనసభ సమావేశం ప్రారంభమయ్యే సమయానికి సభలో కేవలం 30 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. దీనిని గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, వెంటనే చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును పిలిచి సభ్యుల గైర్హాజరుపై ఆరా తీశారు. సభకు రాని ఎమ్మెల్యేలకు తక్షణమే ఫోన్లు చేసి పిలిపించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో విప్‌లు రంగంలోకి దిగి ఫోన్లు చేయడంతో, 17 మంది సభ్యులు హుటాహుటిన సభకు చేరుకున్నారు. అయితే, అలా వచ్చిన వారిలో కూడా కొందరు సభ్యులు కీలక చర్చలు జరుగుతుండగానే సభ నుంచి నిష్క్రమించడం ముఖ్యమంత్రి ఆగ్రహాన్ని మరింత పెంచింది. "ఈ విధంగా ఉంటే సమావేశాలు ఎలా జరుగుతాయి? ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో గెలిపించారు, వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదు" అని చంద్రబాబు సభ్యులను ఉద్దేశించి అన్నారు. ఇదే విషయంపై స్పీకర్ ఎ. అబ్దుల్‌ఖాదర్ కూడా స్పందించి, సభ్యులందరూ సమావేశాలు ముగిసే వరకు సభలో ఉండాలని, హాజరు విషయంలో రాజకీయ పార్టీలు బాధ్యత తీసుకోవాలని సూచించారు.
టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యేలు ఈ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఘటనపై విపక్షాలు కూడా స్పందిస్తూ, అధికార పక్ష సభ్యుల క్రమశిక్షణా రాహిత్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సీఎం కఠినంగా వ్యవహరిస్తారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# అభిషేక్ సిక్సర్ల రికార్డు..



సూపర్ ఫామ్ లో ఉన్న భారత విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మ తన ఖాతాలో మరో అరుదైన రికార్డును వేసుకున్నాడు. బుధవారం దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో అద్భుతమైన అర్ధ సెంచరీ (37 బంతుల్లో 75, 6 ఫోర్లు, 5 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఈ క్రమంలో అసియాకప్ ఒక ఎడిషన్ లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్ గా కొత్త రికార్డును నెలకొల్పాడు. కేవలం 5 మ్యాచ్ ల్లోనే తను ఈ ఘనత సాధించడం విశేషం. గతంలో ఈ రికార్డు శ్రీలంకకు చెందిన ఓపెనర్ సనత్ జయసూర్య పేరిట ఉంది. 2008 ఎడిషన్ లో తను 14 సిక్సర్లు బాదడం విశేషం. అప్పుడు ఈ టోర్నీ వన్డే ఫార్మాట్ లో జరిగింది. టోర్నీ ఇప్పటివరకు 16 సిక్సర్లు బాదిన అభిషేక్.. బంగ్లాపై మ్యాచ్ లో ఐదు సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. తన జోరుతో మైదానంలోని ప్రత్యర్థి బౌలర్లు చేష్టలుడిగి చూస్తూ ఉండి పోయారు. భారీ సిక్సర్లతో తన జోరును కొనసాగిస్తూ, కేవలం 25 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్న అభిషేక్.. సెంచరీ సాధిస్తాడని అభిమానులు ఆశించారు. గత మ్యాచ్ లో కూడా 70ం స్కోరు చేసిన అభిషేక్.. ఈసారి కూడా ఫ్యాన్స్ ను నిరాశపరుస్తూ మళ్లీ 70ం స్కోరుపైనే ఔటయ్యాడు. అయితే ఈసారి రనౌట్ రూపంలో తను ఔటవడం అభిమానులను షాక్ కు గురిచేసింది. ఇక సూపర్-4లో శ్రీలంకతో చివరి లీగ్ మ్యాచ్ తోపాటు ఫైనల్ (అర్హత సాధించడం దాదాపు ఖాయమే) మ్యాచ్ ఉండటంతో తన సిక్సర్ల సంఖ్యను మరింత పెంచుకోవాలని శర్మ అభిమానులు కోరుకుంటున్నారు. ఈనెల 26న లంకతో, ఫైనల్ మ్యాచ్ ఈనెల 28న జరుగుతుంది. ఇక ఈ మ్యాచ్ లో గెలిస్తే ఫైనల్ బెర్తు సాధిస్తుందన్న అంచనాతో బరిలోకి దిగిన భారత్.. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసి, భారీ స్కోరు సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 168 పరుగులు చేసింది. నిజానికి ఇన్నింగ్స్ ఆరంభంలో అభిషేక్ చేసిన విధ్వంసంతో ఇండియా భారీ స్కోరు సాధిస్తుందని భావించినా, మిడిలార్డర్ విఫలం కావడంతో అనుకున్నదానికంటే చాలా తక్కువ స్కోరుకే పరిమితం అవ్వాల్సి వచ్చింది. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా (29 బంతుల్లో 38, 4 ఫోర్లు, ఒక సిక్సర్)తో సమయోచిత బ్యాటింగ్ తో జట్టుకు మంచి స్కోరును అందించే ప్రయత్నం చేశాడు. మరో ఓపెనర్ శుభమాన్ గిల్ (29) కూడా వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. ఇక బౌలర్లలో రిషాద్ హుస్సేన్ రెండు వికెట్లతో రాణించాడు. ముస్తాఫిజుర్ రహ్మాన్ టీ20ల్లో 150 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. దీంతో ఈ ఘనత సాధించిన తొలి బంగ్లా దేశీప్లేయర్ గా తను రికార్డులకెక్కాడు.

# పాకిస్థాన్ ఆటగాళ్లపై ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు



భారత్, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ లో అతిగా ప్రవర్తించిన ఆ ఇద్దరు పాక్ క్రికెటర్స్ పై భారత్ క్రికెట్ బోర్డు చర్యలకు ఉపక్రమించింది. ఈవిషయాన్ని ఐసీసీ దృష్టికి తీసుకెళ్లింది. ఈ-మెయిల్ రూపంలో ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు చేసింది. పాక్ ప్లేయర్లు హారిస్ రవూఫ్, ఫర్హాన్ నుంచి లిఖితపూర్వక వివరణ కోరే అవకాశం ఉంది. వారు ఇవ్వని పక్షంలో ఐసీసీ ఎలైట్ ప్యానెల్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ ఎదుట వాదనలు వినిపించాల్సిన అవసరం ఉంది. భారత్‌తో మ్యాచ్‌లో పాక్ బ్యాటర్ ఫర్హాన్ హాఫ్ సెంచరీ చేసిన తర్వాత గన్‌షాట్ చూపిస్తూ హావభావాలు ప్రదర్శించాడు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి చేష్టలకు పాల్పడటం విమర్శలకు దారితీసింది. తన సెలబ్రేషన్స్‌ను ఫర్హాన్ సమర్థించుకొనేందుకు ప్రయత్నించాడు. అప్పటికప్పుడు అలా సంబరాలు చేసుకున్నా..బయట ఎవరు ఏమనుకున్నా పట్టించుకోను అని వ్యాఖ్యానించాడు. హారిస్ రవూఫ్ ఏకంగా జెట్ ఫ్లైట్‌లు కూలినట్లు 6-0 అని సైగలు చూపించాడు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు చెందిన ఆరు ఫైటర్ జెట్ విమానాలను తమ సైన్యం కూల్చేసిందని పాక్ ప్రభుత్వం ప్రగల్భాలు పలికింది. దానిని గుర్తు చేసేలా హారిస్ చేష్టలు ఉన్నాయనేది ప్రధాన విమర్శ. ఇక భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్‌తో వాగ్వాదానికీ దిగాడు. ఇప్పటికే రిఫరీ విషయంలో అవమానాలు ఎదుర్కొన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భారత్‌పై అక్కసును మాత్రం వదలట్లేదు. టీమ్ఇండియా సారథి సూర్యకుమార్ యాదవ్‌పై ఐసీసీకి పీసీబీ ఫిర్యాదు చేసింది. గ్రూప్ స్టేజ్‌లో పాక్‌పై భారత్ విజయం సాధించింది. ఆ గెలుపును పహల్గాం ఉగ్రదాడి బాధితులు, భారత సైన్యానికి అంకితం ఇస్తున్నట్లు సూర్య వెల్లడించాడు. ఇప్పుడు అదే పాక్ కడుపు మంటకు కారణమైంది. సూర్య వ్యాఖ్యలు రాజకీయపరంగా ఉన్నాయంటూ ఐసీసీ దృష్టికి పీసీబీ తీసుకెళ్లింది.

# ఫైనల్‌కు 12వ సారి భారత్ !



ఆసియా కప్ 2025లో, భారతీయ జట్టు చాలా మంచి ప్రదర్శన ఇచ్చి ఫైనల్ కి వెళ్ళింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో, టీమ్ ఇండియా 5 మ్యాచ్‌లు గెలిచి సూపర్-4 రౌండ్‌లో అధిపత్యం చూపి, సెప్టెంబర్ 28న ఫైనల్ ఆడటానికి సిద్ధంగా ఉంది. ఇది ఇండియా ఆసియా కప్‌లో 12వ ఫైనల్. ఈ టోర్నమెంట్‌లో ఇండియా చాలా బాగా ఆడింది. గ్రూప్ స్టేజ్, సూపర్-4 రౌండ్‌లో టీమ్ ప్రతి మ్యాచ్‌లో తన శక్తి చూపించింది. ఫైనల్‌లో ఇండియాకి పాకిస్థాన్‌తో సమరం ఉండవచ్చు. ఇండియా ఆసియా కప్ చరిత్రలో 11సార్లు ఫైనల్ ఆడింది, అందులో 8సార్లు గెలిచింది. 1984, 1988, 1995, 1999, 2010, 2016, 2018, 2023లో భారత ఛాంపియన్‌గా నిలిచింది. ఈసారి ఇండియా కోసం యువ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ అద్భుతంగా ఆడాడు. 5 ఇన్నింగ్స్‌లలో 248 పరుగులు చేశాడు. టోర్నమెంట్‌లో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్‌మెన్, రెండు మ్యాచ్‌లలో అర్ధ శతకాలు కొట్టాడు, పాకిస్థాన్‌తో సూపర్-4లో 74 పరుగులు, బంగ్లాదేశ్‌తో 75 పరుగులు చేశాడు. అభిషేక్ దూకుడు బ్యాటింగ్ టీమ్ ఇండియాని ప్రతి మ్యాచ్ లో బలమైన స్థితిలో నిలబెట్టింది. అభిషేక్ రెండు సార్లు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు కూడా గెలిచాడు. భారత్ గెలుపులో చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ సహకారం కూడా ముఖ్యమైంది. అయన ఈ టోర్నీలో 12 వికెట్లు తీశాడు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో, రెండు బంతులకు రెండు వికెట్లు తీసి, ప్రతిపక్ష జట్టుని డిఫెన్స్‌లో పడేశాడు. అయన బౌలింగ్‌లో ఇండియా టీమ్‌కి చాల సార్లు ముఖ్యమైన విజయాలు అందిచింది. భారత్ ఇప్పుడు సెప్టెంబర్ 26న సూపర్-4లో ఆఖరి మ్యాచ్ శ్రీలంకతో ఆడుతుంది. ఇప్పటికే శ్రీలంక ఫైనల్ రేసు నుంచి తప్పుకుంది. కానీ ఈ మ్యాచ్ ఇండియాకి ఫైనల్ ముందు సన్నాహకంగా ఉపయోగపడనుంది. ఈ పెర్ఫార్మెన్స్‌తో ఇండియా ఫైనల్‌లో టైటిల్‌ని కాపాడుకోడానికి సిద్ధంగా ఉంది. సెప్టెంబరు 28న ఫైనల్‌లో పాకిస్థాన్ లేదా బంగ్లాదేశ్‌తో ఏదో ఒక జట్టుతో ఆడనుంది. బంగ్లాదేశ్ దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పాకిస్థాన్‌తో తలపడనుంది. ప్రస్తుతానికి, ఆసియా కప్ సూపర్ 4 పట్టికలో పాకిస్తాన్ బంగ్లాదేశ్ కంటే ముందంజలో ఉంది, కానీ రెండు జట్లు 4 పాయింట్లతో ఉన్నాయి. నికర రన్ రేట్ మాత్రం వేరుగా ఉంది. బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ ఓడిస్తే, ఆసియా కప్ 2025లో భారతదేశం %జం% పాకిస్తాన్ మ్యాచ్‌ను చూసే అవకాశం ఉంటుంది. ఈ సంవత్సరం దుబాయ్‌లో నాల్గోసారి మ్యాచ్‌ను చూసే అవకాశం ఉంటుంది . గాయం కారణంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌కు దూరంగా ఉండాల్సి వచ్చినందున, పాకిస్తాన్ కెప్టెన్ లిట్టన్ దాస్ రంగంలోకి దిగుతాడా అనేది కూడా ఆసక్తికరంగా ఉంటుంది. ఈ టోర్నమెంట్‌లో భారతదేశం యొక్క ఫామ్ ప్రశంసనీయం. ఐదు విజయాలతో, భారతదేశం అజేయంగా నిలిచింది. బంగ్లాదేశ్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. పాకిస్తాన్ కూడా ఈ సీజన్‌లో భారతదేశం చేతిలో రెండుసార్లు ఓడిపోయింది. అందువల్ల, పాకిస్తాన్ లేదా బంగ్లాదేశ్ ఫైనల్‌కు చేరుకున్నా, భారత జట్టు విజయానికి మంచి అవకాశం ఉందని భావిస్తారు.



# బిగ్ బాష్ లీగ్‌లోకి రవిచంద్రన్ అశ్విన్

భారత క్రికెట్ దిగ్గజం, ప్రపంచంలోని అత్యుత్తమ స్పిన్ బౌలర్లలో ఒకరైన రవిచంద్రన్ అశ్విన్.. అస్ట్రేలియాలోని ప్రముఖ బిగ్ బాష్ లీగ్ టీ20 టోర్నమెంట్‌లో ఆడటానికి ఒప్పందం కుదుర్చుకున్నాడు. సిడ్నీ థండర్ జట్టు తమ 15వ బీబీఎల్ సీజన్ కోసం అశ్విన్‌ను తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీని ద్వారా బిగ్ బాష్ లీగ్‌లో ఆడుతున్న అత్యంత ప్రసిద్ధ, సీనియర్ భారతీయ ఆటగాడిగా రవిచంద్రన్ అశ్విన్ ఘనత సాధించారు. బిగ్ బాష్ లీగ్‌లో ఆడుతున్న మొదటి భారతీయ ఆటగాడు అశ్విన్ అని విస్తృతంగా ప్రచారం జరుగుతున్నప్పటికీ.. ఆ గౌరవం భారత అండర్-19 జట్టు మాజీ కెప్టెన్ ఉన్ముక్త్ చంద్ కు దక్కుతుంది. ఉన్ముక్త్ చంద్ భారత క్రికెట్ నుంచి పదవీ విరమణ చేసిన తర్వాత, 2021-22 సీజన్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ తరఫున ఆడాడు. ప్రస్తుతం ఉన్ముక్త్ చంద్ అమెరికా కోసం క్రికెట్ ఆడుతున్నాడు. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఐపీఎల్‌తో సహా భారత క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుంచి పదవీ విరమణ చేసిన ఆటగాళ్లు మాత్రమే విదేశీ టీ20 లీగ్‌లలో పాల్గొనడానికి అర్హులు. ఈ విధంగా చూస్తే, భారత క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తర్వాత బిగ్ బాష్ లీగ్‌లో చేరిన రెండో భారతీయ ఆటగాడు, అత్యంత ప్రముఖ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్. రవిచంద్రన్ అశ్విన్ గతేడాది డిసెంబర్‌లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి, గత నెలలో ఐపీఎల్ టోర్నమెంట్ నుంచి తన రిటైర్మెంట్‌ను ప్రకటించారు. ఈ రిటైర్మెంట్ నిర్ణయమే అతనికి విదేశీ లీగ్‌లలో ఆడేందుకు మార్గం సుగమం చేసింది. 38 ఏళ్ల అశ్విన్ తన 221 మ్యాచ్‌ల ఐపీఎల్ కెరీర్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌తో సహా ఐదు జట్ల తరఫున ఆడి 187 వికెట్లు తీశారు. అంతర్జాతీయ స్థాయిలో 287 మ్యాచ్‌లలో 765 వికెట్లు పడగొట్టి, టెస్ట్ క్రికెట్‌లో 537 వికెట్లతో ప్రపంచంలో 7వ ప్రముఖ బౌలర్‌గా నిలిచారు. ఈ కొత్త ఒప్పందం గురించి రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడుతూ.. "సిడ్నీ థండర్ జట్టు నన్ను ఎలా ఉపయోగించుకోబోతున్నారనే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నారు. నన్ను ఆడించే విషయంలో వారికి ధైర్యం కూడా ఉంది. ఆ జట్టు నాయకులతో నేను జరిపిన సంభాషణలు చాలా బాగున్నాయి. డేవిడ్ వార్నర్ ఆడే విధానం నాకు చాలా ఇష్టం, మన కెప్టెన్ కూడా మనలాగే ఆలోచించడం ఎల్లప్పుడూ మంచి విషయం. థండర్ అభిమానుల కోసం నా అత్యుత్తమ ఆటను ప్రదర్శించడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని చెప్పారు. సిడ్నీ థండర్ జనరల్ మేనేజర్ ట్రెంట్ కోప్లాండ్ మాట్లాడుతూ, "అశ్విన్ సిడ్నీ థండర్ జట్టును ఎంచుకోవడం నాకు చాలా గర్వంగా ఉంది. అతని ఉత్సాహం, విజయం సాధించాలనే కోరిక మమ్మల్ని ఆకర్షించాయి. టోర్నమెంట్ మధ్యలో అతని ప్రపంచ స్థాయి బౌలింగ్ జట్టుకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తుంది. ఒక నాయకుడిగా, మార్గదర్శకుడిగా యువ ఆటగాళ్లకు అతని అనుభవం వెలకట్టలేనిది. పశ్చిమ సిడ్నీలో వేగంగా పెరుగుతున్న భారతీయ సమాజంతో అశ్విన్ అనుబంధం మాకు కొత్త అభిమానులను సృష్టిస్తుంది" అని అన్నారు. అశ్విన్ సిడ్నీ థండర్ జట్టులో డేవిడ్ వార్నర్, లాకీ ఫెర్గూసన్, సామ్ బిల్లింగ్స్, పాకిస్తాన్ ఆటగాడు షదాబ్ ఖాన్ వంటి స్టార్ ఆటగాళ్లతో కలిసి ఆడనున్నారు. సిడ్నీ థండర్ స్క్వాడ్:వెస్ అగర్, టామ్ ఆండ్రూస్, రవిచంద్రన్ అశ్విన్ (భారత్), కామెరూన్ బాన్‌క్రాఫ్ట్, సామ్ బిల్లింగ్స్ (ఇంగ్లాండ్), ఓలి డేవిస్, లాకీ ఫెర్గూసన్ (న్యూజిలాండ్), మాథ్యూ గిల్క్స్, క్రిస్ గ్రీన్, ర్యాన్ హాడ్లీ, షదాబ్ ఖాన్ (పాకిస్తాన్), సామ్ కోన్‌స్టాస్, నాథన్ మెక్‌ఆండ్రూ, బ్లేక్ నికితారాస్, డేనియల్ సామ్స్, తన్వీర్ సంఘా, డేవిడ్ వార్నర్.

# ఆస్ట్రేలియా-ఏ జట్టుతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్

**• కెప్టెన్‌గా స్టార్ క్రికెటర్ శ్రేయస్ అయ్యర్ ఎంపిక**



ఆస్ట్రేలియా-ఏ జట్టుతో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం ఇండియా-ఏ జట్టును బీసీసీఐ ప్రకటించింది. స్టార్ క్రికెటర్ శ్రేయస్ అయ్యర్‌ను ఈ సిరీస్‌కు కెప్టెన్‌గా నియమిస్తున్నట్టు బీసీసీఐ వెల్లడించింది. శ్రేయస్ అయ్యర్ ఇండియా-ఏ జట్టుకు నాయకత్వం వహించనున్నారు. అంతకుముందు, ఆస్ట్రేలియా '%ూ%'తో జరిగిన అనధికారిక టెస్ట్ సిరీస్‌లో కూడా శ్రేయస్ అయ్యర్ ఇండియా-ఏ కెప్టెన్‌గా వ్యవహరించారు. అయితే, రెండో టెస్ట్ మ్యాచ్ ప్రారంభానికి కొద్ది సమయం ముందు ఆయన ఆకస్మికంగా కెప్టెన్సీని వదులుకుని జట్టు నుంచి విడుదల కావడం చర్చనీయాంశమైంది. రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌కు ముందు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీని వదులుకోవడానికి ప్రధాన కారణం వెన్ను నొప్పి. గతంలో శస్త్రచికిత్స చేయించుకున్న శ్రేయస్ అయ్యర్.. మళ్లీ వెన్నులో కొద్దిగా పట్టేసినట్టు , బిగుసుకుపోయినట్టు అనిపిస్తున్నట్లు తెలిపారు. ఈ కారణంగానే ఆయన రెడ్ బాల్ క్రికెట్ నుంచి ఆరు నెలలు విరామం తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని ఆయన బీసీసీఐకి కూడా తెలియజేశారు. ఆరోగ్య సమస్య ఉన్నప్పటికీ.. ఇప్పుడు వన్డే సిరీస్‌కు సారథిగా బాధ్యతలు చేపట్టడం గమనార్హం. మొదటి వన్డేకు ఇండియా '%ూ%' జట్టు:శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశ్ షెడ్గే, విప్రజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జప్‌నీత్ సింగ్, యుద్ధవీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), ప్రియాంశ్ ఆర్య, సిమర్‌జీత్ సింగ్. రెండు, మూడు వన్డేలకు ఇండియా '%ూ%' జట్టు:శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్-కెప్టెన్), అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశ్ షెడ్గే, విప్రజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జప్‌నీత్ సింగ్, యుద్ధవీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్. ఇరానీ కప్ కోసం 'రెస్ట్ ఆఫ్ ఇండియా' జట్టు:రజత్ పాటిదార్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్, ఆర్యన్ జుయల్ (వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్ (వైస్-కెప్టెన్), యశ్ ధుల్, షేక్ రషీద్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), తనుష్ కోటియన్, మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్, ఖలీల్ అహ్మద్, ఆకాష్ దీప్, అన్షుల్ కంబోజ్, సారన్ష్ జైన్.

# ఫైనల్ ముందు టీమిండియాను వెంటాడుతున్న భయం ఏంటి..?

ఆసియా కప్ 2025లో టీమిండియా అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్‌కు దూసుకెళ్లింది. ప్రస్తుత టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా గ్రూప్ దశలో అప్రతిహతంగా విజయాలను సాధించింది. సూపర్-4 రౌండ్‌లోనూ బలమైన పాకిస్తాన్, బంగ్లాదేశ్ జట్లను వరుసగా ఓడించి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో జట్టు బలంగా కనిపిస్తున్నా.. భారత జట్టును ఓ భయం వెంటాడుతోంది. అదే.. దారుణమైన ఫీల్డింగ్ వైఫల్యం. టీమిండియా వరుసగా 2 సూపర్-4 మ్యాచ్‌లలో చేసిన ఈ పెద్ద పొరపాటే ఫైనల్లో టైటిల్‌ను దూరం చేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. పాకిస్తాన్ జట్టుతో జరిగిన కీలకమైన సూపర్-4 మ్యాచ్‌లో భారత ఫీల్డర్లు చూపించిన ప్రదర్శన ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. జట్టు ఏకంగా 5 క్యాచ్‌లు వదిలేసింది. అంతే కాకుండా ఓ సులవైన రనౌట్ అవకాశాన్ని కూడా కోల్పోయింది. అంటే 6 వికెట్లు తీసే అవకాశాలను వదులుకోవడం ప్రపంచ స్థాయి జట్టుగా పేరున్న భారత్ కు తగని విషయం. ఈ వైఫల్యం జట్టుపై తీవ్ర ఒత్తిడిని పెంచింది. పాకిస్థాన్‌పై చేసింది ఒక్క మ్యాచ్ పొరపాటు అనుకుంటే.. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా ఫీల్డింగ్‌లో ఎలాంటి మెరుగుదల కనిపించలేదు. ఆ మ్యాచ్‌లోనూ భారత ఆటగాళ్లు 5 క్యాచ్‌లు వదిలేశారు. ఇందులో అత్యంత విచిత్రమైన అంశం ఏమిటంటే, ఈ 5 క్యాచ్‌లలో ఏకంగా నాలుగు క్యాచ్‌లు కేవలం ఒకే బ్యాట్స్‌మెన్ సైఫ్ హసన్ ఇచ్చినవే. "క్యాచెస్ విన్ మ్యాచెస్" (క్యాచ్‌లు మ్యాచ్‌లను గెలిపిస్తాయి) అనే సూత్రం క్రికెట్‌లో అందరికీ తెలిసిందే. సూపర్-4 మ్యాచ్‌లలో తక్కువ బలమైన జట్లపై ఈ పొరపాట్లు చేసినా విజయం సాధించినప్పటికీ, ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లలో ఇలాంటి చిన్న పొరపాటు కూడా జట్టుకు భారీ నష్టాన్ని, టైటిల్‌ను కోల్పోయే ప్రమాదాన్ని కలిగించవచ్చు. ప్రపంచ స్థాయి జట్టుగా ఉన్న టీమిండియా ఫైనల్‌కు ముందు తమ ఫీల్డింగ్ లోపాలను తక్షణమే సరిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే, అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్ చేరినా.. కప్పు గెలిచే అవకాశం చేజారే ప్రమాదం ఉంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# పవన్ 'ఓజీ' ఫీవర్...

## ఫ్యాన్స్‌కు పండగేనంటున్న టాలీవుడ్




పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఓజీ' చిత్రం గురువారం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. నిన్న రాత్రి నుంచే తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్ షోలు పడ్డాయి. విడుదలైన తొలి షో నుంచే ఈ సినిమా పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. కేవలం అభిమానులే కాకుండా, టాలీవుడ్ సినీ ప్రముఖులు కూడా ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. దీంతో 'ఓజీ' ఫీవర్ ఇండస్ట్రీని ఓ ఊపు ఊపేస్తోంది.
యువ దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామాపై పలువురు దర్శకులు, నిర్మాతలు, హీరోలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. "స్క్రీన్‌పై అసలైన ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్‌ను చూశాం. పవన్ కల్యాణ్ నటన అద్భుతం. ఇది నిజంగా బ్లాక్‌బస్టర్" అని దర్శకుడు బాబీ ట్వీట్ చేశారు.
నిర్మాత నాగవంశీ స్పందిస్తూ, ""ఓజీ' ఒక ఫైర్‌స్టార్మ్. ఇంట్రో, ఇంటర్వెల్ సీన్లు గూస్‌బంప్స్ తెప్పించాయి. పవన్ స్వాగ్, తమన్ బీజీఎం అదిరిపోయాయి. హంగ్రీ చీతా వేట మొదలైంది" అని పేర్కొన్నారు. మరో నిర్మాత ఎస్‌కేఎన్, ఈ చిత్రం ఫ్యాన్స్‌కు పండగలా ఉందని, దసరా సీజన్‌లో దీపావళిని తెచ్చిందని అన్నారు.
హీరో నాని కూడా, "వేరే వాళ్ల మాటలు వినకండి. 'ఓజీ' బ్లాక్‌బస్టర్ అంతే" అంటూ చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. సినిమాకు వస్తున్న స్పందనతో మెగా ఫ్యామిలీలోనూ పండగ వాతావరణం నెలకొంది. మెగా హీరోలు సాయి ధరమ్ తేజ్, వరుణ్ తేజ్ థియేటర్‌లో సాధారణ ప్రేక్షకుల మధ్య కూర్చుని సినిమా చూస్తూ కాగితాలు విసురుతూ సందడి చేశారు. పవన్ కల్యాణ్ పిల్లలు అకీరా, ఆద్య కూడా తండ్రి సినిమాను చూసి ఎంజాయ్ చేశారు.
సినిమాలో పవన్ ఎంట్రీ, యాక్షన్ సన్నివేశాలు, పవర్‌ఫుల్ డైలాగులు ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్నాయని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా తమన్ అందించిన నేపథ్య సంగీతం (బీజీఎం) మాస్ ఆడియన్స్‌కు పూనకాలు తెప్పిస్తోందని అంటున్నారు. ఈ సినిమాతో దర్శకుడిగా సుజీత్ తన విజన్‌ను మరోసారి నిరూపించుకున్నాడని సినీ వర్గాలు ప్రశంసిస్తున్నాయి.

# జయం రవికి మరో షాక్

## ఇంటిని వేలం వేయనున్న బ్యాంకు



తమిళ నటుడు జయం రవి(రవి మోహన్) మరోసారి వార్తల్లోకెక్కాడు. ఇప్పటికే తన భర్య ఆర్తితో విడాకుల వివాదం కోర్టులో నడుస్తుండగా.. తాజాగా అతడి ఇల్లు వివాదంలో చిక్కుకుంది. చెన్నైలోని ఇంజంబక్కంలో ఉన్న ఆయన ఇంటిని వేలం వేయడానికి బ్యాంకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ ఇంటికి సంబంధించి జయం రవి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో ప్రైవేటు బ్యాంక్ అధికారులు ఆయన ఇంటికి వేలం నోటీసులను అంటించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్త కోలీవుడ్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. జయం రవి తన ఇంటి కోసం ఒక ప్రైవేటు బ్యాంక్ నుంచి పెద్ద మొత్తంలో గృహ రుణం తీసుకున్నట్లు సమాచారం. ఈ రుణానికి సంబంధించిన నెలవారీ ఈఎంఐలను ఆయన చెల్లించకపోవడంతో వడ్డీతో కలిపి సుమారు రూ.7.60 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినట్లు బ్యాంకు జారీ చేసిన నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే ఈ రుణం చెల్లించమని బ్యాంక్ యాజమాన్యం గతంలో పలుమార్లు జయం రవికి నోటీసులు పంపించింది. కానీ వాటికి జయం రవి స్పందించకపోవడంతో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ కింద ఈ ఇంటిని వేలం వేసి తమ బకాయిలను వసూలు చేసుకోవడానికి బ్యాంక్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తుంది.

# సాహితీ ఇన్ ఫ్రా కేసులో నటుడు జగపతిబాబును విచారించిన ఈడీ




టాలీవుడ్ ప్రముఖ నటుడు జగపతిబాబు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరుకావడం చిత్ర పరిశ్రమలో కలకలం రేపింది. భారీ మోసానికి పాల్పడిందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న సాహితీ ఇన్ ఫ్రా కేసులో భాగంగా, అధికారులు ఆయనను సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఆయన ఈడీ కార్యాలయానికి రావడం చర్చనీయాంశంగా మారింది.దాదాపు నాలుగు గంటల పాటు సాగిన ఈ విచారణలో, జగపతిబాబు గతంలో సాహితీ ఇన్ ఫ్రా సంస్థ యాడ్స్ లో నటించ అంశంపై ఈడీ అధికారులు దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ఆ సంస్థ ప్రకటనల్లో నటించినందుకు గాను ఆయనకు అందిన పారితోషికం, చెల్లింపుల మార్గాలపై వివరాలు సేకరించినట్టు సమాచారం. ఆ లావాదేవీల గురించి కూపీ లాగినట్లు తెలుస్తోంది.ప్రీ-లాంచ్ ఆఫర్ల పేరుతో కస్టమర్లను ఆకర్షించిన సాహితీ ఇన్ ఫ్రా, సుమారు 700 మంది నుంచి రూ. 800 కోట్లకు పైగా వసూలు చేసి మోసానికి పాల్పడిందనేది ప్రధాన ఆరోపణ. ఈ నిధులను షెల్ కంపెనీలకు మళ్లించి అక్రమాలకు పాల్పడ్డారని ఈడీ దర్యాప్తులో తేలింది. ఇదే కేసులో భాగంగా, మోసం ద్వారా సంపాదించిన సొమ్ముతో కొనుగోలు చేసిన రూ.161 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ ఇప్పటికే అటాచ్ చేసింది.
గతంలో ఎలాంటి వివాదాల్లోనూ పేరు వినిపించని జగపతిబాబును ఈడీ విచారించడం ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం ప్రకటనల్లో నటించినందుకే ఆయన్ను సాక్షిగా విచారించారా లేక మరేదైనా కోణం ఉందా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది.

# హాట్ టాపిక్ సమంత వాచ్‌ధర



తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది.
ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ కంపెనీది..? దాని ధర ఎంత ? అంటూ గూగుల్ లో ఆరా తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది. మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం" సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ "రక్త బ్రహ్మాండ్" లోనూ సమంత తన నటనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుంది. ఇకపోతే సమంత-రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు. కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.

# ఆలియా భట్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో విమర్శలు



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. సెలబ్రిటీలు మాట్లాడే ప్రతి మాటనూ చాలా జాగ్రత్తగా గమనించే ఈ రోజుల్లో, ఆమె తన గత చిత్రాల గురించి చేసిన ఒక చిన్న పొరపాటు నెటిజన్లకు టార్గెట్‌గా మారింది. దీంతో కొందరు ఆమెను విమర్శిస్తుంటే, మరికొందరు అభిమానులు మాత్రం ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు.
విషయంలోకి వెళ్తే, ఇటీవల ఇటలీలోని మిలాన్‌లో గూచీ స్ప్రింగ్/సమ్మర్ 2026 ఫ్యాషన్ షో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గూచీ గ్లోబల్ అంబాసిడర్‌గా హాజరైన ఆలియా భట్, మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తన తదుపరి చిత్రం 'ఆల్ఫా' గురించి ప్రస్తావిస్తూ, అది తన కెరీర్‌లోనే మొదటి యాక్షన్ సినిమా అని, ఈ ప్రాజెక్ట్ పట్ల ఎంతో ఉత్సాహంగా ఉన్నానని, కాస్త భయంగా కూడా ఉందని తెలిపారు.
ఆలియా చేసిన ఈ వ్యాఖ్యలే ఇప్పుడు వివాదానికి కారణమయ్యాయి. 'ఆల్ఫా' ఆమె మొదటి యాక్షన్ సినిమా ఎలా అవుతుందని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఆమె నటించిన 'రాజీ', 'జిగ్రా' వంటి చిత్రాల్లో కూడా అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయని గుర్తు చేస్తున్నారు. అంతేకాకుండా, హాలీవుడ్ చిత్రం 'హార్ట్ ఆఫ్ స్టోన్'లో సైతం ఆమె తన యాక్షన్ ప్రతిభను నిరూపించుకున్నారని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇంతటి అనుభవం ఉన్నప్పటికీ, 'ఆల్ఫా'ను తన తొలి యాక్షన్ చిత్రంగా పేర్కొనడం సరికాదని విమర్శిస్తున్నారు.అయితే, ఆలియా అభిమానులు మాత్రం ఆమె వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. 'రాజీ' చిత్రంలో యాక్షన్ ఉన్నప్పటికీ, అది ప్రధానంగా స్పై థ్రిల్లర్ అని, కథకే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని వాదిస్తున్నారు. అలాగే, 'జిగ్రా'లో కూడా యాక్షన్ సన్నివేశాలు పరిమితంగానే ఉన్నాయని చెబుతున్నారు. కానీ, 'ఆల్ఫా' చిత్రం పూర్తిగా యాక్షన్ ప్రధానంగా తెరకెక్కుతున్నందువల్లే, ఆలియా దానిని తన మొదటి పూర్తిస్థాయి యాక్షన్ సినిమాగా భావించి ఉండవచ్చని మద్దతు తెలుపుతున్నారు. ప్రస్తుతం ఈ అంశంపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613